# నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి

## మహిళా వర్సిటీలో ఘనంగా ఇంజినీర్స్ దినోత్సవం

**మహిళా విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** నూతన ఆవిష్కరణలపై ఇంజినీర్లు దృష్టి పెట్టాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రత్నకుమారి పేర్కొన్నారు. తిరుపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంజినీర్స్‌డేను వర్సిటీ సావేరి సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఉపకులపతి ఆచార్య రత్నకుమారి మాట్లాడుతూ ఇంజినీరింగ్ రంగంలో పరిశోధనలు పెరగాలన్నారు. విద్యార్థులు కూడా పరిశోధనలపై దృష్టి సారించాలని చెప్పారు. ఇంజినీరింగ్ రంగ అభివృద్ధికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన జయంతిని ఇంజినీర్స్‌డేగా జరుపుకోవడం ఆనందకరమన్నారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితులను అనుసరించి ఇంజినీర్లు ప్రధాన పాత్ర పోషించి సమాజ పురోభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ విశ్రాంత ఛైర్మన్ దేవేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ సోలార్ పవర్, ప్రస్తుత, భవిష్యత్తు ప్రాధాన్యాన్ని వివరించారు. తర్వాత ఇంజినీరింగ్ రంగంలో విశేష సేవలందించిన 8 మందికి సన్మానం చేశారు.

### సన్మాన గ్రహీతలు వీరే

ఇంజినీర్స్‌డే సందర్భంగా మహిళా వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ రంగంలో విశేష సేవలందించిన 8 మందికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య రత్నకుమారి, ఏపీఎస్పీడీసీఎల్ విశ్రాంత ఛైర్మన్ దేవేంద్రనాథ్‌రెడ్డి సన్మానం చేశారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ రామ్‌సింగ్, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణారావు, అమరరాజ పవర్ సిస్టమ్స్ మేనేజర్ గుణరంజన్, తితిదే చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కార్తికేయన్, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల బీవోఎస్ ఛైర్మన్ ప్రొఫెసర్ సత్యనారాయణ, మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఈశ్వర్‌రెడ్డి, ఐఈఐ అధ్యక్షులు దేవేంద్రనాథ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య విజయలక్ష్మి, ప్రొఫెసర్ సంగమేశ్వరరావు, డిస్కం మాజీ సీఎండీ విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.










**డిస్కం డైరెక్టర్ రామ్‌సింగ్, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణారావు, అమరరాజ సంస్థ టెక్నికల్ హెడ్, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్తికేయన్‌లను సన్మానిస్తున్న మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య రత్నకుమారి**